చదువుతోనే మంచి భవిష్యత్తు

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-సబ్బవరం: చదువుతోనే మంచి భవిష్యత్తు అని,విద్యార్థులకు చదివే పెద్ద ఆస్తి అని, విద్యార్థులు కష్టపడి చదివి గవర్నమెంట్ ఉద్యోగం సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ క్ృష?న్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఆమె విద్యార్థులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సర కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ మితాయిలు పంచిపెట్టారు. అలాగే అనకాపల్లి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు ఆలోచనలు ప్రక్కన పెట్టి మంచిగా చదివి మంచి ఉద్యోగం పొందాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరారు. మంచి ఉద్యోగం పొంది సమాజం మెచ్చుకునేలాగా ఉద్యోగం చేయాలని, ప్రజలకు సేవలు అందించాలని అప్పుడే తన తల్లిదండ్రుల కన్న కలలు నెరవేర్చినట్లు అవుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆరో తరగతి చదువుతున్న జి శామ్యూల్ పుట్టినరోజు అవడంతో విద్యార్థికి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తొమ్మిదో తరగతి విద్యార్థి జోష్ ఇంగ్లీష్ లో మాట్లాడి జిల్లా కలెక్టర్ మెప్పు పొందారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ విద్యార్థుల్లో మంచి జోష్ నింపాలని వారికి మోటివేషన్ చేసి మంచి భవిష్యత్తు ఇవ్వాలని అందుకోసమే తాము విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర?త సాధించి అందరూ టాపర్ లు గా నిలవాలని కోరారు.అనంతరం పాఠశాలలో 5 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను తహసీల్దార్ తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు,ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త గ్రేసి,స్థానిక తాసిల్దార్ బి. చిన్నిక ృష్ణ ఎంపీడీవో పి.పద్మజ, ఎం ఈఓ ఎస్. లక్ష్మణరావు, డిటి సిహెచ్. అప్పారావు, ఆర్ఐ వీరయ్య, అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ..

ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు

విశాలాంధ్ర - మునగపాక: అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్,జనసేన నేత వరసత్య, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు నూరిశెట్టి అప్పలనాయుడు యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు, ఎలక రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లకు, పెందుర్తి ఇంచార్జి గండి బాబ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర-సబ్బవరం: నూతన సంవత్సర సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పెందుర్తి దరి సుజాతనగర్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో సబ్బవరం మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు జనసేన, టిడిపి, బిజెపి కూటమి నేతలు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గండి బాబ్జికి మండలంలోని మొగలిపురం గ్రామంలో తన స్వగ ృహంలో నియోజకవర్గ టిడిపి సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి నేతలు, కూటమి నేతలు పూలగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూటమి నేతలు భరిణికాన సాయినాధరావు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గవర అప్పారావు, బుచ్చిరాజు,కోటాన అప్పారావు,ఇందల వెంకటరమణ బలిరెడ్డి అప్పారావు, సాలాపు వెంకటేశ్వరరావు, బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమారస్వామి, వల్లా రమణ సబ్బవరపు రమణ, మేడపాటి రాము టి సత్యనారాయణ పల్లా తాతారావు,రేసుపూడి రమణ, ఆడారి నాగరాజు, బలిరెడ్డి అప్పారావు,సబ్బవరం మండలంలోని పలువురు టీడీపీ, జనసేన, బిజెపి, కూటమి నేతలు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి భూ రీ సర్వే గ్రామసభలు ప్రారంభం- సబ్బవరం తాసిల్దార్ చిన్నికృష్ణ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఈనెల 2 నుండి 9వ తేదీ వరకు భూరీ సర్వే గ్రామసభలు నిర్వహించనున్నట్లు స్థానిక తాసిల్దార్ బి చిన్నిక ృష? తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ సభలలో ప్రతి రెవెన్యూ గ్రామాలలో గ్రామ సచివాలయం నందు గ్రామసభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్, ఎంపీటీసీ, మండల స్థాయి ప్రజాప్రతి నిధులు, సంబంధిత రైతులు హాజరుకావాలని కోరారు. ఈ నెల 2న విప్పాక అగ్రహారం,ఆసకపల్లి, 3న ఎరుకు నాయుడుపాలెం, గాలి భీమవరం, 5న లగిశెట్టి పాలెం, రాయపురఅగ్రహారం, టెక్కలి పాలెం,6న బంగారమ్మ పాలెం,ఏ.సిరసపల్లి 7న అయ్యన్నపాలెం, ఎల్లుప్పి, బోదువలస, 8న సిహెచ్ అగ్రహారం, మొగలి పురం, ఇరువాడ 9న పైడివాడ అగ్రహారం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -అనకావల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తమ అభిమాన నాయకుడిని, ప్రజా ప్రతినిధికి శుభాకాంక్షలు చెప్పాలని ఆయ నాయకుల అభిమానులు పోటీపడ్డారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామక ృష? కు అధికారులు, పోలీసులు ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీ సీఎం రమేష్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ మాజీ మంత్రి దాడి వీరభద్రవును, ఎమ్మెల్యే కొణతాల రామక ృష?దు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు నివాసానికి ఆయన అభిమానులు, టిడిపి శ్రేణులు భారీగా చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గడిచిన 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యంగా అనకాపల్లి జిల్లాకు ఆశాజనకమైన మార్పుల సంవత్సరంగా నిలిచింది.కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివ ృద్ధి దిశగా బలంగా ముందడుగు వేసింది.గత ఒక్క సంవత్సరంలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క అనకాపల్లి జిల్లా లో దాదాపు మూడు లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది.ఇది యువతకు ఉపాధి అవకాశాలు,పరిశ్రమల విస్తరణకు బలమైన పునాది వేసింది.ఈ సూర్తితో ప్రారంభమయ్యే కొత్త సంవత్సరం అనకాపల్లి జిల్లా ప్రజల జీవితాల్లో మరింత సంతోషం,సంక్షేమం,అభివ ృద్ధిని తీసుకురావాలని మనసారా కోరుకుంటు అనకాపల్లి జిల్లా అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బిఎంవిఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులు

విశాలాంధ్ర-అనకాపల్లి: ఈ నూతన సంవత్సరం మీ జీవితాలలో ప్రతి రోజు సంతోషంగా, సుఖంగా ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా నలుమూలల నుంచి ఎం వి ఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు విషెస్ చెప్పేందుకు గురువారం పట్టణంలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయంకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ, ఈ కొత్త సంవత్సరంలో మీ కలలు నెరవేరాలని, మీ ఆశలు ఫలించాలని ఎం వి ఆర్ కోరారు. మన సమాజంలో శాంతి, సౌభ్రాత ృత్వం, సమానత్వం నెలకొనాలని కోరుకుంటున్నానన్నారు. మన దేశం అభివ ృద్ధి అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందాలని, మన ప్రజలు సంతోషంగా జీవించాలన్నారు. కొత్త ఆశలతో, నూతన ఆశయాలతో, వినూత్న ఆరంభాలతో, సరికొత్త ఆలోచనలతో, గతం మిగిల్చిన జ్ఞాపకాలతో, చేదు అనుభవాల పాఠాలతో మీ కలల సహకారం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు. ఈ ఏడాది మీ ఇంటిల్లిపాదికీ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలతో తోలనాడాలని ఎం వి ఆర్ వెల్లడించారు. దీనిలో భాగంగా అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మిఠాయిలు, కేకులు, బిస్కెట్లు పంచిపెట్టారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ, తారలతో నిండిన ఆకాశం ఎంత ప్రకాశవంతంగా ఉంటుందో, పువ్వులతో నిండిన వనము ఎంత అందంగా ఉంటుందో.. ఈ సంవత్సరం లో మీ జీవితం కూడా అంతే అందంగా ప్రశాంతంగా ఉండాలని ఎం వి ఆర్ కు ఆశీస్సులు అందించారు. గత సంవత్సరం ఇచ్చిన అనుభవాల స్ఫూర్తితో, మీరూ మరెన్నో విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంవిఆర్ ను అభిమానులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని విజయరామరాజుపేట గ్రామ కమిటీ పెద్దలు, తుమ్మపాల అభిమానులు, ముదుర్తి గ్రామ అభిమానులు, కసింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీ స్టేట్ వైడ్ అక్కినేని నాగార్జున నాగచైతన్య అఖిల్ ఫాన్స్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, ఎలమంచిలి నియోజకవర్గ అభిమానులతో పాటు అడ్వకేట్ జయరాం తనయుడు హరిప్రసాద్, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు ఎం వి ఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దట్టమైన పొగ మంచు : ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర-కె.కోటపాడు: కొత్త సంవత్సరం మొదటి రోజునే తెల్లవారుజామున విస్తారంగా పొగ మంచు కురవడంతో అనేక మంది ఇబ్బంది పడ్డారు. తెల్లవారి జాము నుంచి ఉదయము 8 గంటల వరకు మంచు కురుస్తూనే ఉంది. దీంతో రోడ్లన్నీ మంచు తోనే కప్పి ఉన్నాయి. ప్రయాణం చేసేవారు చాలా ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై వాహనాలు వెళ్లేటప్పుడు రోడ్లు కనపడక లైట్లు వేసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు పాద చారులు ఇబ్బంది పడ్డారు. ఈ ఏడాదిలో ఇంత విపరీతంగ పొగ మంచు కురవడం ఇదే మొదటిసారి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చెప్పేందుకు బయలుదేరే విద్యార్థులు ఉద్యోగులు మంచు వల్ల ఇబ్బందులు పడ్డారు . ఈ పొగ మంచు వలన పంటలకు ఎటువంటి నష్టం ఉండదు కాని ఇప్పుడిప్పుడే వస్తున్న మామిడి పూతపై ఎక్కువ ప్రభావం చూపుతుందని పలువురు అంటున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారికి కలెక్టర్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - అనకావల్లి (కలెక్టరేట్): నూతన సంవత్సరాన్ని పురస్క రించుకుని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లాను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం క ృషి చేస్తామని ఆయన తెలిపారు. నూతన సంవత్సరం జిల్లాకు శాంతి, సుభిక్షం, సమ ృద్ధి తీసుకురావాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ఎం.పి.లకు శుభాకాంక్షల వెల్లువ....

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, అనకాపల్లి ఎం.పి. రమేష్ లకు గురువారం ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాజుకు స్థానిక తహసిల్దార్ రామారావు, రెవెన్యూ సిబ్బంది గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కూటమి కుటుంబ సభ్యులు చూడాలని కోరారు.

వికలాంగులకు , వృద్ధులకు దుస్తువులు పంపిణీ.

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : సుమారు రెండు వేల మంది వికలాంగులకు , వ ృద్ధులకు నర్సీపట్నం లోని శ్రీరామ టెక్స్ టైల్స్ యజమాని రాంబాబు ఉచితంగా నూతన దుస్తువులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది నూతన సంవత్సరం కానుకగా దివాంగులకు, వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. అందరితోపాటు వాళ్ల కూడా పండుగలకు మంచి దుస్తులు ధరించి , సంతోషంగా గడపాలని లక్ష్యంతో ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. వృద్ధులకు, దివాంగులకు తనవంతుగా సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

పాయకరావుపేట నియోజవర్గంలో డిఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు కసరత్తు ?

విశాలాంధ్ర-యస్.రాయవరం : పారిశ్రామికంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న పాయకరావు పేట నియోజకవర్గంలో పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటుకు హెూం శాఖ కసరత్తు చేస్తుందని విశ్వసనీయ సమాచారం. పాయకరావు పేట, నక్కపల్లి మండలాలలో పరిశ్రమలు ఏర్పాటు అవడం జనాభా పెరగడం వంటి వాటిపై ద ృష్టి సాధించడం పై పోలీసులు ప్రణాళికలు వేసుకుంటున్నారు. ప్రస్తుతము నక్కపల్లి మండలంలోని ఏపీఐఐసీ ద్వారా పరిశ్రమల స్థాపనకు భూ కేటాయింపులు స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ వంటి పరిశ్రమలు రానున్న నేపథ్యంలో శాంతిభద్రతలు పరిశ్రమల రక్షణ భరోసా ఇవ్వడం కోసం పోలీస్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ రావడంతో హెూం శాఖ దీనిపై ద ృష్టి పెట్టింది. స్థానిక శాసన సభ్యురాలు వంగలపూడి అనిత రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా ఉండడంతో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు ఖాయమని పలువురు అంటున్నారు .ఇప్పటికే అడ్డు రోడ్డు జంక్షన్ పేరుతో ఎస్ .రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభం అయింది .దీంతో ఈ నియోజకవర్గానికి డిఎస్పి కార్యాలయం కూడా వచ్చేసినట్లనే భావిస్తున్నారు. నక్కపల్లి లేదా అడ్డరోడ్డు: నూతన డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రాంతాలను గుర్తించే పనిలో పోలీస్ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది నక్కపల్లి కేంద్రంగా లేదా అడ్డరోడ్డు అనే దానిపై చర్చిస్తున్నట్లు తెలుస్తుంది .కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడంతో ఎలమంచిలి నియోజకవర్గంలో మండలాలను కూడా కలిపి ఏర్పాటు చేయాలా లేదా అన్న దానిపై ఉన్నత స్థాయి అధికారులు నిర?యం తీసుకునే అవకాశం ఉంది .ప్రస్తుతము నర్సీపట్నం డీఎస్పీ పర్యవేక్షణలోనే పాయకరావుపేట నియోజకవర్గం లో మండలాలు అన్ని ఉన్నాయి ఈ కార్యాలయం వస్తే శాంతి భద్రతలు ప్రజల రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాదని పలువురు అంటున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలోని నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు తిమ్మాపురం గ్రామంలోని అడ్డరోడ్ జంక్షన్ రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఆర్డీవో వివి రమణ ను రెవెన్యూ అధికారులు రాజకీయ పార్టీ నాయకులు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మి ,జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు , పెదగుమ్ములూరు గ్రామంలో మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు లను పలువురు రాజకీయ పార్టీ నాయకులు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ జె .రమేష్ బాబు, ఎంపీడీవో మీనా కుమారి ,డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ,కొరుప్రోలు పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ ,వైసిపి సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు ,జనసేన సీనియర్ నాయకులు సేనాపతి బాబురావు, ఏ పి టి ఎఫ్ నాయకులు కర్రి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ లో ఇంజనీరింగ్ విద్యార్థికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-నర్సీపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయిలో సింహాచలంలో జరిగిన జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో నర్సీపట్నం జివిఆర్ హెల్త్ జిమ్ కు చెందిన ఆదిశేషు అనే ఇంజనీరింగ్ విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. గురువారం ఈ విద్యార్థిని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. 55 కేజీల విభాగంలో బాడీ బిల్డింగ్ లో ఆదిశేషూ పోటీపడ్డాడు. 110 కేజీల బరువులు ఎత్తాడు. ఫైనల్స్ చేరిన ఆరుగురి లో విజేతగా నిలిచాడు. జివిఆర్ హెల్త్ జిమ్ కోచ్ పురుషోత్తం తమ విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 13మందికి ప్రశంసపత్రాలు...

విశాలాంధ్ర-రావికమతం : గత మూడు నెలల కిందట టీడీపీ ఆధ్వర్యం లో నిర్వహించిన సువరిపాలన తోలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన రావికమతం మండలానికి చెందిన సుమారు 13 మంది కార్యకర్తలకు గురువారం చోడవరం నియోజకవర్గం కార్యకర్తలకు చోడవరం ఎమ్మెల్యే కె ఎన్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ రాజు మాట్లాడుతూ ప్రశంసావత్రాలు అందుకున్నవారితో పాటు, అవి పొందకపోయినా పార్టీ కోనం, ప్రజల కోసం నిబద్ధతతో నిరంతరం శ్రమిస్తున్న అనేక మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కి బలమైన పునాద న్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా, అహర్నిశలు కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపి అధ్యక్షులు కోమటి శంకరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కావు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు, కన్నంపేట మాజీ ఎంపీటీసీ బంటు శ్రీను,మండల ఐ టిడీపి అధ్యక్షు లు గల్లా నాని బాబు,మజ్జి అప్పారావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాంబిల్లిలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-రాంబిల్లి : దిమిలి గ్రామంలో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావుని మర్యాదపూర్వకంగా కలిసి వారికి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, అలాగే యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యలమంచిలి పట్నా అధ్యక్షులు నానాజీ, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజామహేష్, ఎర్రవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సేనాపతి తులసీరామ్, సేనాపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్డ సంచులు ఉచిత పంపిణీ ....

విశాలాంధ్ర-చోడవరం : సి.డి.వి.ఎం. కమ్యూనిటీ వారి సదావే టీం సామాజిక కార్యక్రమం లో భాగంగా గురువారం స్థానిక స్వయం భూ విగ్నేశ్వర ఆలయం వద్ద 1000 గుడ్డ సంచుల (క్లాత్ బ్యాగ్స్) ను ఉచితంగా పంపిణీ చేశారు. నేటి నుండి ప్రారంభ ప్రారంభమైన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించేందుకు గుడ్డ సంచులు వాడకం ఎంతో మేలు అని టీం సభ్యులు అవగాహన కల్పించారు. గుడ్డ సంచులు వాడకంతో ప్రక ృతికి, ఆరోగ్యానికి, జీవరాశులకు అపారమైన మేలు కలుగుతుందని వారు తెలియజేశారు.కిరాణా, కూరగాయల మార్కెట్లు, ఇతర షాపులకు వెళ్లినప్పుడు క్లాత్ బ్యాగ్ తీసుకెళ్లడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించగలమని సదావే సభ్యులు ప్రేరణాత్మకంగా వివరించారు. ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సదావే సభ్యులు, కొత్త సంవత్సర ఆరంభాన్ని ప్రక ృతి పరిరక్షణకు అంకితం చేస్తూ ఈ సరికొత్త ఆలోచనను ముందుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా ద ృక్పథంతో అనేక మంది పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కొత్త సంవత్సరం - కొత్త ఆలోచన అనే భావంతో సదావే టీమ్ ముందుకు వచ్చి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి కి, కార్యాలయంలోను, స్టేషన్ సీఐ పీ అప్పలరాజు తదితరులకు గుడ్డ సంచలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ అడ్మిన్ రాజేష్ కొప్పాకతో బాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

పాల్తేరులో ఫెక్సీలో ఫోటోలు వేయడంపై వివాదం

ఒకే పార్టీకి చెందిన వారి మధ్య కొట్లాట

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు ముందుగానే గొడవలు ప్రారంభమయ్యాయి. నూతన సంవత్సర వేడుకలకు సంబందించి వేసిన ఫెక్సీలో ఫోటోలు పెట్టడంపై ఒకే పార్టీకి చెందిన వారి మధ్య కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో పాల్తేరు శివారు అంకంపేటకు చెందిన పిట్ల శ్రీరాములు తలకు తీవ్ర గాయాలు కాగా, పిట్ల శివ, రాయుడు సతీష్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. నూతన సంవత్సర వేడుకలకు సంబందించి అర్థరాత్రి జరిగిన కొట్లాటకు సంబందించిన పిట్ల శ్రీరాములు అందించిన వివరాలు ఇలా ఉన్నారు. పాల్తేరు శివారు అంకంపేటకు చెందిన పిట్ల శ్రీరాములు నూతన సంవత్సర వేడుకలకు ఫెక్సీ ఏర్పాటు చేసి అందులో హెూంమంత్రి వంగలపూడి అనిత, గ్రామానికి చెందిన కొందరు కూటమి నాయకులు ఫోటోలతో ఫెక్సీ పెట్టారు. ఇందులో పిట్ల శ్రీరాములు తన కులానికి చెందిన వారి ఫోటోలను ఫెక్సీలో నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్నట్లుగా ఏర్పాటు చేశారు. అయితే ఫెక్సీలో ఇతరుల ఫోటోలు ఎందుకు పెట్టావంటూ ఫోటోలతో సంబంధం లేని వ్యక్తులు వచ్చి గొడవకు దిగారు. గొడవ కాస్త ముదిరి కర్రలు, రాడ్లు, సీసాలతో పిట్ల శ్రీరాములుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అడ్డం వచ్చిన పిట్ల శివ, రాయుడు సతీష్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం తునిలోని ప్రైవేటు అసుపత్రికి తరలించారు. దాడి జరిగిన విషయమై పిట్ల శ్రీరాములు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామంలో జరిగిన గొడవలకు సంబంధించిరెండు వర్గాల వారు గాయాల పాలయ్యారని గ్రామం లో పికెట్ ఏర్పాటుచేసి బాధ్యులైన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సిఐ అప్పన్న తెలిపారు.

గాయాలపాలైన శ్రీరాములు